



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 పేజీలు 12


# ఎరువుల సమస్యలు తీరేదెట్లా?

- చాలీచాలని ఎరువులతో ఇబ్బందులు పడుతున్న రైతులు
- పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ ముందు రైతుల తోపులాట
- పోలీసుల సహకారంతో టోకెన్ల పంపిణీ
- నాలుగు గంటలు నిలబడితే ఒక్క సంచి యూరియా అందజేత
- పట్టించుకోని పాలకులు... ఉన్నతాధికారులు
- వెంటనే ఎరువుల సమస్యలను తీర్చాలని రైతుల డిమాండ్



పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): ఎరువుల సమస్య రైతన్నలు పట్టి పీడిస్తుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంమై సుమారు రెండు నెలల కావస్తున్న ప్రభుత్వం రైతులకు ఎరువుల సమస్యలు తీర్చడం లేదు. ఆర కోర ఎరువులతో రైతులు ప్రతి నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రైతు సేవా సహకార సంఘాల ద్వార అందచేస్తున్న యూరియ అసలైన రైతులకు అందడం లేదన్న ఆరోపనలు వినబడుతున్నారు. సోమవారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంలో 200 బస్తాల యూరియ ఎరువులు రావడంతో రైతులు ఉదయం ఆరు గంటలకే బారులు తీరారు. నాలుగు గంటలు వేచి ఉంటే ఆధార్ కార్డుపై ఒక్క ఎరువు యూరియ బస్తా పంపిణి చేశారు. దీంతో రైతులు ప్రభుత్వం, అధికారులపై మండి పడుతున్నారు. మిగతా 3లో

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మంచినీటి కనెక్షన్ కావాలంటే

# చెప్పులు అరిగేలా తిరగాల్సిందే

- పాత కలెక్షన్లను కొనసాగించరు కొత్త కనెక్షన్లు తీసుకుందామంటే ఇవ్వరు
- ఇది బిజెఎంసి జలమండలి అధికారుల పనితీరు
- చేతులు తడపనిదే కొత్త కనెక్షన్ ఇవ్వడం లేదని ఆరోపిస్తున్న వినియోగదారులు



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మంచినీటి కనెక్షన్లకు దరఖాస్తు చేసుకున్న వినియోగదారులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్న (హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి) కిస్మత్పూర్ సెక్షన్ జల మండలి అధికారులు. మంచినీటి కనెక్షన్లు కావాలంటే జల మండలి కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిర గాల్సిందే..నాన్న తంటాలు పడి క్యాన్ నెంబర్ కొరకు దరఖాస్తు చేసుకుంటే తమ సహనాన్ని పరీక్షిస్తున్నారని వినియోగదారులు మండిపడుతున్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తనకు 20 రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా కాకపోవడంతో. ఈ విషయాన్ని అధికారులను ప్రశ్నించగా? వారు మొదట మీరు క్యాన్ నెంబర్ తీసుకోండి అలా తీసుకోవడం వలన మీకు మంచినీరు సకాలంలో సరఫరా కాకపోతే జలమండలి మంచినీటి ట్యాంకర్ ని 500 రూపాయలు అందజేస్తుందని తెలిపారు. అధికారుల సూచనల మేరకు తాను జూన్ 7- 2025 లో మీ సేవలో 1000రూపాయలు కట్టి కొత్త కనెక్షన్ కు దరఖాస్తు చేసుకున్నానన్నారు. మిగతా 2లో

## "సీపీఎస్ వద్దు.. యూపీఎస్ వద్దు

- పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) మాత్రమే కావాలి"

... పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా మేడ్చల్‌లో ఉద్యోగుల సభ




3లో

## అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

-మంజూరైన అభివృద్ధి పనులలో అలసత్వం వహించరాదు - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



3లో

## చిన్నఎల్కిచర్ల, దేవునిపల్లి బస్సును పున : ప్రారంభించిన ఎమ్మెల్యే




కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 1): కొందుర్గు మండల పరిధిలోని చిన్న ఎల్కిచర్ల, అయోధ్యాపూర్‌తాండల మీదుగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దేవునిపల్లికి వెళ్లే ఆర్టీసీ బస్సును సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ బస్‌డిపోలో పున:ప్రారంభించారు. మిగతా 2లో

## గణనాథుని ఆశీస్సులతో భక్తుల కోరికలు నెరవేరాలి

జల్‌పల్లి పెద్ద చెరువులో వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):దేశవ్యాప్తంగా ప్రజలు గణపతి వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహిస్తారని, ఆ వినాయకుడి ఆశీస్సులతో అందరి కోరికలు నెరవేరాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వినాయకుడిని వేడుకున్నారు. మిగతా 2లో

# గణనాథుని ఆశీస్సులతో భక్తుల కోరికలు నెరవేరాలి





**మొదటిపేజీ తరువాయి...** వినాయక నిమజ్జనం సందర్భంగా సోమవారం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గల పెద్ద చెరువును సందర్శించి, గణేష్ నిమజ్జన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. జల్ పల్లి చెరువులో గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా, తగిన భద్రత కల్పించాలని అధికారులకు సూచించారు. శానిటేషన్, ట్రాఫిక్ నియంత్రణ, లైటింగ్, తాగునీటి వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ తో పాటు, పోలీస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా వినాయక ఉత్సవాలు జరుపుకుంటున్న ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి విఘ్నాలు లేకుండా కోరుకున్న కోరికలు నెరవేరాలని ఆ వినాయకుడిని కోరుకుంటూ, ప్రజలు సంతోషంగా వినాయక నిమజ్జనాన్ని చేసుకోవాలని, అందుకు జల్ పల్లి చెరువులో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో కేసిఆర్ ప్రభుత్వ హయాంలో మహేశ్వరం నియోజకవర్గం లో ఉన్న చెరువులన్నీ సుందరీకారంగా మార్చారన్నారు. చెరువులో డ్రైన్ వాటర్ కలవకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందులో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రాల చెరువు, బాలాపూర్, తుక్కుగూడ, నాదర్గుల్, జల్ పల్లి చెరువులతోపాటు కొన్ని చెరువులను నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూసామన్నారు. నిమజ్జనంలో ఎలాంటి అపశృతి లేకుండా, భక్తులు జాగ్రత్త వహించాలన్నారు. జల్ పల్లి చెరువులో నిమజ్జనానికి చంద్రాయన్ గుట్ట, నగర శివారు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వస్తారని అన్నారు. అయితే భక్తులను ఇంత దూరం ఎందుకు వస్తున్నారని అడిగితే, జల్ పల్లి చెరువు నీరు స్వచ్ఛంగా ఉంటుందని, అందులో ఆ వినాయకుడిని నిమజ్జనం చేస్తే శుభం కలుగుతుందని అన్నారు. అందుకుగాను చెరువులో చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే డ్రైనేజీ వాటర్ కలవకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో నీరు కలుషితం కాకుండా ముందస్తు ప్రణాళిక చేపట్టాలన్నారు. జల్ పల్లి చెరువు సుందరీకరణ పనుల కోసం 9 కోట్లు మంజూరయ్యాయని, దానికి సంబంధించిన నిధులు అలాగే ఉన్నాయని, అధికారులను సంప్రదించి త్వరలో చెరువు సుందరీ కరణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. చెరువులో గణేష్ నిమజ్జనం చేయడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఇదంతా ఒక ఎత్తే నిన్న జరిగిన అసెంబ్లీ చాలా రోజులు జరుగుతుందని అనుకున్నాము. రాష్ట్రమంతా ఉన్న రైతులకు యూరియా కొరత ఉందని, రాష్ట్రమంతా వరదలతో అతలాకు కుతులమవుతుందని, అసెంబ్లీలో చర్చించవచ్చు అని, అసెంబ్లీ ప్రారంభించినందుకు సంతోషించాము. కానీ రైతులకు సరిపడా యూరియా అందక రైతులు గోసపడుతున్నారని అన్నారు. వరదలతో నిజాంపేట్, సిద్దిపేట, కామారెడ్డి ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం వాటి ప్రస్తావని ఎత్తలేదు. ప్రభుత్వం అవేవీ పట్టించుకోకుండా, అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ఒకే ఒక ఆలోచనతో కేసిఆర్ ను బద్నాం చేసే కుట్ర పన్నారని అన్నారు. కాళేశ్వరం ఉపయోగంలో లేదని, కేసీఆర్ పై బురద రాసే ప్రయత్నం చేస్తున్నారని, వాస్తవాలు చెబితే వినే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని అన్నారు. తెలంగాణ సాధించి, భగీరథ ప్రయత్నం చేసిన కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి చేసే విమర్శలు సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై చేస్తున్న దాడి కాదని, రాష్ట్ర ప్రజలందరిపై చేస్తున్న దాడి అని అన్నారు. కాళేశ్వరాన్ని, మేడిగడ్డని ఎండబెట్టి ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. నేడు కాంగ్రెస్,బిజెపి ఒకటై కేసీఆర్ ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలందరికీ అర్థమవుతుందన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, ఆర్ ఓ జ్యోతి రెడ్డి, మున్సిపల్ డిఈ ఇస్రాత్ ఆయేషా, బిఆర్ఎస్ కోఆప్షన్ సభ్యులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు పల్లపు శంకర్, షేక్ అఫ్జల్, యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్, నాయకులు సత్తిరెడ్డి, గోపాల్ రెడ్డి, సయ్యద్ పటేల్, ఇద్రిస్, గుండు నర్సింగ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నఎల్కిచర్ల, దేవునిపల్లి బస్సును పున : ప్రారంభించిన ఎమ్మెల్యే



**మొదటిపేజీ తరువాయి...** కరోనా సమయంలో బస్సును రద్దు చేయడంతో విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోన్నారని, ఈ విషయాన్ని తన దృష్టికి తెచ్చిన వెంటనే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి, బస్సును పున:ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఎన్నికల సమయంలో కూడా ఆయా గ్రామాల వారికి మాట ఇవ్వడం జరిగిందని, బస్సు పున:ప్రారంభంతో మాట నెరవెర్చడం జరిగిందని, బస్సు సౌకర్యాన్ని ఆయా గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బస్సులో ప్రయాణించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు మంగులాల్‌నాయక్, పురుషోత్తంరెడ్డి, శివరాజ్, శ్రీనివాస్ నాయక్, రాఘవేందర్‌గౌడ్, సాయిలు, జహాంగీర్, లింబ్యా, అశోక్, శ్రీకాంత్, నర్సింహ్మా, బాల్‌రాజ్, లింగం, సునిల్, బసప్ప, వెంకటయ్య పాల్గొన్నారు.

### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మంచినీటి కనెక్షన్ కావాలంటే

## చెప్పులు అరిగేలా తిరగాల్సిందే




**మొదటిపేజీ తరువాయి...** దరఖాస్తు చేసుకోగానే తన మొబైల్ కు మెసేజ్ రావడంతో ఇంటి పత్రాలను కిస్మత్పూర్ సెక్షన్ కార్యాలయంలో అందజేశానన్నారు. నెల రోజుల తర్వాత మీ ఇంటి పత్రాలలో ఇంటి నిర్మాణానికి గల అనుమతి పత్రం లేదని తెలపడంతో. తాను ఇంటి నిర్మాణ పత్రాలను అధికారులకు ఇచ్చాను అని చెప్పారు. నిర్మాణం అనుమతి పత్రాలు ఇచ్చిన తర్వాత మీ దరఖాస్తు సమయం ముగిసిపోయిందని మరల 1000 రూపాయలు కట్టి కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో. వారు చెప్పిన విధంగానే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు తనకు కొత్త కనెక్షన్ క్యాన్ నెంబర్ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా మళ్లీ మీ ఇంటి సందర్శించి సర్వే చేయాలని చెబుతున్నారని వాపోయారు. క్యాన్ నెంబర్ కొరకు తాను నెలలు తరబడి కార్యాలయం చుట్టు తిరుగుతుంటే ఇప్పటివరకు కొత్త కనెక్షన్ క్యాన్ నెంబర్ ఇవ్వకపోవడం పై అధికారుల పనితీరుపై మండిపడ్డారు. తన డబ్బులను వృధా చేయడమే కాకుండా కనెక్షన్ కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎవరైతే జలమండలి అధికారుల చేతులు తడుపుతున్నారో వారికి మాత్రం వెంటనే క్యాన్ నెంబర్ లు ఇస్తున్నారని ఆరోపించారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ జలమండలి కార్యాలయం పైన ఉన్నత అధికారులు దృష్టి సారించి విచారించాలని కోరారు. ఇప్పటికైనా సామాన్యులను ఇబ్బందులు పెట్టకుండా వెంటనే మంచినీటి కనెక్షన్లను ఇచ్చే విధంగా ఉన్నత అధికారులు చూడాలన్నారు.

## జిల్లేడు గ్రామంలో ఘనంగా బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(సెప్టెంబర్:1): మండల పరిధిలోని జిల్లేడు గ్రామంలో సోమవారం నాడు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని కి ఘనంగా పూజలు నిర్వహించారు. మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పడకంటీ వెంకటేశ్ మాట్లాడుతూ మా గ్రామములో అన్ని వర్గాల నాయకులు కలసి ఈ రోజు బొజ్జ గణపయ్య కు ప్రత్యేక పూజలు నిర్వహించా మని ఆయన తెలిపారు. గణపతి మండపం దగ్గర సాంస్కృతక కార్యక్రమాలు నిర్వహించా మని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్న దాన కార్యక్రమం విజయవంతం జరిగింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు మిది గడ్డ బాబు రావు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బెక్కమ్ శశిధర్, ఎల్లేశ్వర్, పొట్టి బాల్ చంద్రయ్య, కుక్కల మల్లేశ్, ఇలిటం అనంతి, పాడకంటి నవీన్ పటేల్, పడ కంటి ప్రవీణ్, పడకాంటి పద్మమ్మ, పడా కంటి సంధ్య, పదకంటీ జ్యోతి, మేడిపల్లి రఘు, చించేటి మల్లేశ్, గడ్డం మల్లేశ్, కుక్కల సంతోష్, మీది గడ్డ నవీన్, మిద్దె గిరి, పొట్టి రఘు, పొట్టి శ్రీకాంత్, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఊరు చివరలో మురుగు నీరు కాలువతో ఇరుక్కు అయిన రోడ్డు

**- నిత్యం ప్రమాదం తప్పించుకొని బాట సారులు, ప్రయాణికులు ఇబ్బంది**

**-చూసి చూడనట్లు వదిలేస్తున్న అధికారులు - వై ఎస్ ఆర్ యువ సేన జిల్లా అధ్యక్షులు పంది జయరాజ్**



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 1 ): యాచారం మండల కేంద్రంలోని నంది వనపర్తి గ్రామంలో మురుగునీరు కాలువతో రోడ్డు సగానికి కొట్టుకుపోయి బాటసారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్ఆర్ యువసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంది జయరాజ్ అన్నారు. సోమవారం మేజర్ న్యూస్ తో పంది జయ రాజ్ మాట్లాడుతూ...నంది వనపర్తి నుంచి బొల్లిగుట్ట తండా, మల్కిజ్ గూడ, మేడిపల్లి మీదుగా ఈ రహదారి కొనసాగి సాగర్ హైవే కు కలుస్తుందని తెలిపారు. గ్రామానికి చివరి వైపు, తాడిపర్తి రోడ్డు కలిసే విధంగా రోడ్డు ఉండడం తో ఈ రోడ్డు పై నుంచి పొలాలకు వెళ్లే రైతులు, పశువులు, అన్ని రకాల వాహనాలు, స్కూల్ బస్సు రాకపోకలు జరుగుతాయని, రోడ్డుకు ఇరువైపులా స్మశాన స్థలాలు, ఒక వైపు స్మశాన స్థలంకు వెంచర్ అనుకోని ఉండడంతో మరోవైపు నుంచి వచ్చే ఇళ్ల స్థలాల మురుగునీరు కాలువ సాఫీగా వెళ్లకపోగా, వర్షాలు వచ్చినప్పుడు నీరు వేగంతో రావడంతో నీరు రోడ్డుపై నుంచి వెళ్లి రోడ్డు కొంచెం కొంచెం గా తెగిపోతుందని తెలిపారు. ప్రయాణికులు భయం భయంగా ఈ రోడ్డు పై నుంచి వెళు_న్నారు అని, చాలా మార్లు ఈ రోడ్డు వల్ల ప్రమాదాలు జరిగాయన్నారు. గ్రామ రైతులు, ద్విచక్ర వాహన దారులు రోడ్డు విషయం పై తమతో ఎన్నో మార్లు చర్చించ్చారని, తమ వెంబడి మేము నడుస్తామని ఆయనతో తెలియజేసినట్లు జయరాజ్ తెలిపారు. గతం లో పలుమార్లు అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లినా స్పందించలేదని ఆరోపించారు. ఇకనైనా మురుగునీరు సాఫీగా వెళ్లేటట్లు చేసి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను కోరారు. లేని యెడల ప్రజలతో పెద్ద ఎత్తున నిరసన తెలియచేయల్సి వస్తుందని హెచ్చరించారు.

# వరదల ప్రభావంపై కలెక్టర్లతో
# సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



సీఎంతో వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ కలెక్టర్, అధికారులు.



కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,**
**మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 1):** గత ఏడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి కేంద్రం నుంచి నిధులు రాకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఈ విషయాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్లను ఆదేశించారు. వరదల ప్రభావంపై రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు సూచనలు చేశారు.

భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని, ఇప్పటివరకు విపత్తు నిర్వహణ నిధులతో చేపట్టిన పనుల వివరాలను కలెక్టర్లు సమర్పించాలని సూచించారు.

వర్షాలు, వరదల వల్ల జరిగిన పంట నష్టం అంచనా వేసి వెంటనే నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. గతంలో వరదల సమయంలో ఎస్డీఆర్ఎఫ్ బృందాలు బాగా పనిచేశాయని, ఇకపై ఎన్డీఆర్ఎఫ్ సహాయం అవసరం లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలను పెంచాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో వర్షాల కారణంగా 1,052 చోట్ల - 1,023 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయని సీఎంకు అధికారులు నివేదించారు. దీనిపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, అలాగే హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న చెరువులను వెంటనే నోటిఫై చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, మల్కాజిగిరి డీసీపీ పద్మజ రెడ్డి, అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, ఆర్డీఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ఎరువుల సమస్యలు తీరేదెట్లా?


ఎరువుల కోసం తోపులాడుతున్న రైతులు


ఎరువుల తోపులాటల్లో రైతు కింద పడటంతో ఆటోల్లో రైతును ఆసుపత్రికి తీసుకెళుతున్న రైతులు

***మొదటిపేజీ తరువాయి...*** పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం ముందు రైతులు ఎరువుల కోసం బారులు తీరగా తోపులాటలో జనగాం గ్రామానికి చెందిన ఓ రైతు బిల్లి పురం పెద్ద మల్లప్ప స్పృహ తప్పి కింద పడిపోవడంతో వెంటనే గ్రామస్థులు ఆ రైతును ఆటో ద్వార ఆసుపత్రికి తరలించారు.ఎరువుల కోసం రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే కనీస వ్యవసాయ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని, వారు ఎక్కడ ఉంటారో ... మండలంలకు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్తితి ఉందని పలు గ్రామాల రైతులు అంటున్నారు.

ఎకరాకు సుమారు నాలుగు నుండి ఐదు బస్తాల యూరియ పంపిణి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పాలకులు, అధికారులు రైతులు సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రైతులకు ఎరువుల సమస్యలు తీర్చనిది ఈ ప్రభుత్వం ఎందుకని మండి పడుతున్నారు. మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం చాలి చాలని ఎరువులు అందచేయడంతో సరైన సమయానికి పంటలకు ఎరువులు వేయక, దిగుబడి రాక, లాగోడికి పెట్టిన అప్పులు ముప్పవుతున్నాయని అంటున్నారు. రెండు, మూడు సార్లు ఎరువుల కోసం బారులు తీస్తే ,ఓ పట్టా పాస్‌బుక్ పై మూడు బస్తాల ఎరువులు అందచేస్తే ఏ పంటలకు ఎంత వేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం రైతుల గోసను పట్టించుకోక పోవడం సిగ్గు చేటని అంటున్నారు. అదే ఎరువులను మార్కెట్లో విక్రయాలు చేస్తే ఇంత ఇబ్బందులు వచ్చేది కాదని పెద్దేముల్, జనగాం, మారేపల్లి, గాజీపూర్, బండపల్లి, లింగంపల్లితో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయాలు చేసిన అనుకున్నంత స్టాక్ లేక పోవడంతో రైతులు ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు .కొన్ని సమయాలల్లో పంటలను అను కున్న సమయంలో ఎరువులు వేసిన ధిగుబడి సక్రమంగా రావడం లేదని, ఎరువులు ఇష్టం వచ్చిన సమయంలో పంటలకు వేస్తే ఏమి దిగుబడి వస్తుందని రైతన్నలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం కురుస్తన్న అడప దడప వర్షాలకు రైతులు చెరుకు, వరి, పత్తి, కంది పంటలకు ఎరువుల అందక తహ తహలాడుతున్నారు. కనీస ఎకరాకు సుమారు మూడు నుండి ఐదు నాలుగు బస్తాల వరకు ఎరువులు అవసరం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఎరువుల సమస్యను తీర్చాలని రైతులు కోరుతున్నారు. దీంతో పలు గ్రామాల రైతులు ఇక్కడ ఎరువులు అందక కర్ణాటక రాష్ట్ర కుంచారం, చించోల్లి, సేడం నుండి ఎరువులను తీసుకరావడం జరుగుతుందని అంటున్నారు.
ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రైతులకు ఎరువుల సమస్యలు రాకుండా చుడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

# పూడూర్ నూతన
# "తహసిల్దార్"గా విజయకుమార్..



**పూడూర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 1):** పూడూర్ మండల నూతన తహసిల్దార్ గా విజయకుమార్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన భరత్ గౌడ్ కలెక్టర్ సూపర్డెంట్‌గా బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో కొడంగల్‌లో విధులు నిర్వహించిన విజయ్ కుమార్ నియమితుల య్యారు. ఆయనతో పాటు డిప్యూటీ తాసిల్దారు వీరేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్ వీరేశంలు బాధితులు చేపట్టారు.ఈ సందర్భంగా తాసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఇందుకు అందరు సహకరించాలని కోరారు.

## అభివృద్ధి పనుల పురోగతిపై
# అధికారులతో కలెక్టర్ సమీక్ష



**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 1):** కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సోమవారం స్థానిక కడా కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంజూరైన అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కడా అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయల బడ్జెట్‌ను కేటాయించి నిధులు మంజూర్ చేయడం జరిగిందన్నారు. మంజూరైన పనులకు ప్రొసిడింగ్స్ ఇచ్చినప్పటికీ పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలను సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో మాడ్రన్ టాయిలెట్‌ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. అదే విధంగా కేజీబీవీలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సౌకర్యవంతంగా ఉండేందుకు పనులు చేపట్టాలన్నారు. రోడ్డు నిర్మాణాల్లో ముందస్తుగా ఇరిగేషన్, విద్యుత్, మిషన్ భగీరథ, అటవీ శఖూఖ అధికారులతో సమన్వయం చేసుకొని పనులు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలో చేపట్టే పనుల నాణ్యతతో ఆదర్శంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ సత్యనారాయణరెడ్డి, సీపీవో వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఈఈ రవికుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్‌తో పాటు ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# "సీపీఎస్ వద్దు.. యూపీఎస్ వద్దు



**మేడ్చల్, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 1):**
దేశవ్యాప్తంగా నిర్వహించిన "పెన్షన్ విద్రోహ దినం"లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, అంతాయపల్లిలో సోమవారం నిర్వహించిన సభలో వందలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "సీపీఎస్ వద్దు - యూపీఎస్ వద్దు - పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) మాత్రమే కావాలి" అంటూ నినాదాలు చేశారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రతను కాపాడేందుకు పాత పెన్షన్ విధానం తప్ప మరేదీ అంగీకరించబోమని ఉద్యోగ సంఘాలు స్పష్టం చేశాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ తో పాటు కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ను కూడా పూర్తిగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

టీజేఏసీ చైర్మన్ బి. రవిప్రకాశ్ మాట్లాడుతూ - "సీపీఎస్/యూపీఎస్ విధానాలు ఉద్యోగుల కష్టార్జిత భవిష్యత్ భద్రతను బలిగొడుతున్నాయి. 2004కి ముందు అమలులో ఉన్న పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) ఉద్యోగుల హక్కు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ స్ఫూర్తి మాలో ఇంకా రగుల్తూనే ఉంది. అదే స్ఫూర్తితో సీపీఎస్‌ను రద్దు చేయించుకుంటాం" అని స్పష్టం చేశారు.అలాగే టీఈజేఏసీ కన్వీనర్, టీజీఓ అధ్యక్షుడు జి. వినోద్ కుమార్ మాట్లాడుతూ - "రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పక్షాన నిలబడి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. దేశవ్యాప్తంగా ఉద్యోగులందరూ ఏకమై పోరాటం చేస్తున్నారు. ఈ పోరాటం విజయం సాధించే వరకు ఆగదు" అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో.. కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామమోహన్, టీజీఓ కార్యదర్శి కురు మూర్తి, ట్రెసా అధ్యక్షుడు సుధాకర్, టీజీవో ఉపాధ్యక్షుడు రవీందర్,ఎస్టీయూటీఎస్ నాయకులు బి. వెంకటేశర్లూ, యు. విట్టల్, జె. ప్రేమ్‌కుమార్, టీఎస్యూటీఎఫ్ నుండి జయసింహారెడ్డి, మధన్‌రెడ్డి, టీయూటీఎఫ్ నుండి రాజు, శ్రీనివాస్‌రెడ్డి, టీపీటీఎఫ్ నుండి రాఘవేందర్, టీఎంజీవో'స్ కార్యదర్శి బి. భరత కుమార్, కోశాధికారి శేష సాయి గిరికాంత్, జాయింట్ సెక్రటరీ అశ్విని, సుధీర్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తిక్, కార్యదర్శి కిషోర్, ఖజాంచి అక్షయ్, లక్ష్మీ ప్రసన్న, చందు, లక్ష్మయ్య, మేడ్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, శామీర్‌పేట్ యూనిట్ అధ్యక్షుడు రవి యాదవ్, మల్కాజిగిరి యూనిట్ కార్యదర్శి అరుణ, కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షురాలు నసీమ, ఖజాంచి సత్యజ్యోతి, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ప్రతినిధి మానిక్యం, క్లాస్-ఫోర్ ఉద్యోగుల ప్రతినిధులు శ్రీనివాస్, మల్లారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి ఏర్పాటు అందరికీ ఆదర్శం

## మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం



ఫరూక్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 01): పట్టణంలోని ప్రశాంత్, సుభాష్‌నగర్ కాలనీల్లో మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయడం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని మాజీ మున్సిపల్ చైర్మెన్ విశ్వం అన్నారు. సోమవారం ప్రశాంత్‌నగర్, సుభాష్‌నగర్ కాలనీలో గల పార్క్‌లో ఏర్పాటుచేసిన వినాయక



మండపం వద్ద గౌరీశంకర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూరి విశ్వం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన మధుసుదనా చారి, రాజేశ్వరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం కాకుండా ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను ఉపయోగించాలన్నారు. మట్టి గణపతి విగ్రహాల వాడకం ద్వారా భక్తి కార్యంతో పాటుగా సమాజానికి మంచి చేసిన వారవుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భార్గవ్‌కుమార్ రెడ్డి, రఘుమారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నా ఉపాధ్యాయులు లేరు

- 1నుండి 7 వ తరగతి వరకు 80 విద్యార్థులు ఉన్న నలుగురు ఉపాధ్యాయులు
- ఉపాధ్యాయులను కేటాయించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్, విద్యాశాఖ ఏడీలకు వినతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 01): ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతున్నాయనుకుంటే విద్యార్థులు ఉన్న సరిపడ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారు. కందుకూరు మండలంలోని మాదాపూర్‌లో ప్రాథమికోన్నత పాఠశాల 1 నుండి 7 తరగతి వరకు 80 మంది విద్యార్థులు ఉన్నా నలుగురే ఉపాధ్యాయులు ఉన్నారు.సోమవారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్,విద్యాశాఖ ఏడిలకు జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో మాదాపూర్ గ్రామస్తులు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా మాదపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 80 మంది విద్యార్థులు చదువుతన్నారనీ ఉపాధ్యాయులు నలుగురు మాత్రమే విద్యాబోధన చేస్తున్నారని పేర్కొన్నారు. మాదాపూర్ పాఠశాల నుండి గత 20 రోజుల క్రితం లింగారెడ్డి (గణితం), నర్సింహ(ఇగ్లీష్) డిప్యుటేషన్‌పై పంపించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఉండి సబ్జెక్ట్ ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు చదువులో వెనకబడిపోతున్నారని తెలిపారు.డిప్యూటేషన్‌పై పంపిన ఉపాధ్యాయులను మాధాపూర్ పాఠశాలకు తీసుకరావాలని వారిని విజ్ఞప్తి చేశారు. లేనిచో విద్యార్థులు,తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు. అదనపు కలెక్టన్ కలిసిన వారిలో రంగారెడ్డి జిల్లా బీజేవైయం ప్రధానకార్యదర్శి బూర దిలీప్ గౌడ్,విద్యార్థుల తల్లిదండ్రులు మంద కుమార్,దండు భాస్కర్, మంద ప్రవీణ్, మంద యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# సీపిఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను అమలు చేయాలి : టిఎస్‌యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి శివారెడ్డి



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 1): సీపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపిఎస్‌ను అమలు చేయాలని టిఎస్‌యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి శివారెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ, సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో, మండల పరిధిలోని చెరుకుపల్లి, విశ్వనాథ్‌పూర్, గంగన్నగూడ గ్రామాల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ కార్పోరేట్ శక్తుల కోసం ఉద్యోగ, ఉపాధ్యాయులను సిపిఎస్‌లోకి నెట్టి వేయడం దారుణమని, పెన్షన్ బిక్ష కాదని, అది తమ హక్కుని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల శ్రేయస్సు దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని, సీపిఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను అమలు చేయాలని వారు కోరారు. ఆయా కార్యక్రమాల్లో కొందుర్గు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపినాథ్, ఉపాధ్యాయులు ప్రేమ్‌సాగర్, వీరేశం, దొరబాబు, సుధాకర్, నర్సింహ్మా, శ్రీదేవి, హేమలత, మానస, శిరీష, వనిత, వీరజ తదితరులు పాల్గొన్నారు.




# స్వంత నిధులతో గుంతల పూడ్చిన మాజీ సర్పంచ్

## –మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డిని అభినందించిన ప్రజలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 01) : గుంతల రోడ్డుతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి గ్రామ మాజీ సర్పంచ్ మంచి మనస్సుతో మట్టిపోయించి గుంతలను పూడ్చి మానవత్వం చాటుకున్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డు పరిధిలోని పామెన స్టేజీ నుంచి ఊరు వరకు రోడ్డంతా పూర్తిగా గుంతలమయంగా మారడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకున్న పామెన మాజీ సర్పంచ్ దావల్‌గారి గోపాల్‌రెడ్డి స్వంత డబ్బులతో రోడ్డుపై పడిన గుంతలను మట్టిపోయించి పూడ్చి మానవత్వం చాటుకున్నారు. మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి గ్రామ ప్రజలు అభినంధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...పామెన వార్డు సభ్యులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, ప్రజలకు ఏ అవసరం



ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డు అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు.

# పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): కేశంపేట మండలం సంతాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామ బీఆర్ఎస్ నాయకుడు సాజిద్ సోమవారం వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. 35 వేల రూపాయల తన స్వంత స్వంత ఖర్చులతో విద్యార్థుల సౌకర్యం కోసం ఫిల్టర్‌ను అందజేసిన సాజిద్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్, శ్వేత, శివలీల, మాజీ సర్పంచ్ వరలక్ష్మీ, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రామస్వామి, సోమరాజు, అశోక్, సురేష్, జంగయ్య, బాల్‌రాజ్, లక్ష్మీనారాయణ, లింగం, నవీన్, మహేష్, శేఖర్, శ్రీను, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 3న మార్కెట్ దుకాణాలకు వేలం

## మార్కెట్ చైర్మన్ యాట గీతా నరసింహ





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01) ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నూతనంగా నిర్మించిన ఎనిమిది దుకాణాలను అద్దె ప్రాతిపదికను అందించేందుకు ఈ నెల మూడో తేదీన వేలం నిర్వహిస్తున్నట్లు మార్కెట్ చైర్ పర్సన్ గీత నరసింహ చెప్పారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఐదు దుకాణాలు, లోపల ఉన్న మూడు దుకాణాలలో ఎస్సీ 1, ఎస్టీ 1, బిసి రెండు, జర్నల్ కేటగిరీకి 4 దుకాణాలు కేటాయించినట్లు వివరించారు. అద్దె ప్రాతిపదికన అందించేందుకు నిర్వహిస్తున్న బహిరంగ వేలంలో పాల్గొనే వారు రెండవ తేదీలోగా 2000 రూపాయలను మార్కెట్ కార్యాలయంలో చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. మూడో తేదీన ఉదయం 11 గంటలకు మార్కెట్ కార్యాలయం ఆవరణలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు, అవకాశాన్ని ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకొని వేలంపాటలో పాల్గొనాలని చైర్ పర్సన్ గీత నరసింహ కోరారు.

# వినాయకుడి పూజలో పాల్గొన్న గణాటే రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో రెడ్డి సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సామాజిక సంఘకర్త ఘనాటే రాజు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శివ రాములు, ఆనంద్, ప్రేమ్ చంద్, ఈశ్వర్, రవీందర్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాజు మాట్లాడుతూ. ఏకదంతుని సేవలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. శ్రీరామ కాలనీలో మండపాలను ఏర్పాటు చేసి, గణపతులను నెలకొల్పిన యువకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జనగాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు...

● పదేళ్ల తరువాత ఇందిరమ్మ ఇండ్లు రాక ● యువ నాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి



పెద్దేముల్ మండల జనగాంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):** అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందచేయడం జరుగుతుందని జిల్లా యువ నాయకుడు రుద్రారం మైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల జనగాం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్, హౌజింగ్ మండల ఏఈ అబ్దుల్ రహీం, మారేపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోమ్ము గోపాల్‌రెడ్డి, జనగాం మాజీ సర్పంచ్ విజయకుమార్, మాజీ ఉప సర్పంచ్ శివకుమార్ సమక్ష్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ సర్టిఫీకట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనగాం గ్రామంలో 19 మంది ఇందిరమ్మ లబ్దిదారులకు పట్టాలు అందచేయడం జరిగిందన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్‌కార్డు, ఒక్క ఇల్లు పంపిణి చేయాలేదన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు రేషన్‌కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లను కూడ మంజురు చేయడం జరిగిందన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో ప్రతి గ్రామంలో ఆర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు రేషన్‌కార్డులు, ప్రభుత్వ పథకాలు అందచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. మళ్లీ పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని పలువురు నాయకులు తెలియచేశారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం చేసిన లబ్ధిదారులకు వెంటనే ప్రభుత్వం మొదటి విడుతలో రూ.లక్ష నిధులు వారి ఖాతాల్లో వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి నర్సింహారెడ్డి, జనగాం మాజీ సర్పంచ్ నర్సిములు, పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ కోహిర్ రవి శంకర్, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరక్టర్ ఉప్పరి మల్లెశం, బోయిని పక్కిరప్ప, చుక్క గోపాల్, యాదప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.



లబ్ధిదారులకు ఇండ్ల ముగ్గులు వేస్తున్న అధికారులు

# మాజీ సీఎం కెసిఆర్‌పై కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలు

● కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రపూరితంగా..
● రాజకీయ కక్షతో కేసీఆర్,హరీశ్ రావుపై సీబీఐ విచారణకు ఆదేశించడం ● కెసిఆర్ పై ఎన్ని కుట్రలు చేసిన నిలబడవు
బిఆర్ఎస్ యాలాల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,
● రైతులకు యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించాలి
● ఇసుక ఎర్రమట్టి మాఫియాలకు అడ్డగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకులకు దక్కింది
● యాలాల పిఎసిఎస్ వైస్ చేర్మెన్ వడ్డే రాములు




**యాలాల మేజర్ న్యూస్ :( సెప్టెంబర్ 01)** కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రపూరితంగా రాజకీయ కక్షతో కేసీఆర్,హరీశ్ రావుపై సీబీఐ విచారణకు ఆదేశించడంపై కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పాలనను ఆపేసి ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టి,ప్రజల సంక్షేమం కోసం పని చేయాలి.కక్షపూరిత రాజకీయాలతో ప్రజలకు మేలు జరగదు అని తెలిపారు.ఇసుక ఎర్రమట్టి మాఫియాలకు అడ్డగా యాలాల మండలాన్ని మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకులకు దక్కింది అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు,సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ పై ఎన్ని కుట్రలో చేసిన నిలబడవు రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్తారు .ప్రజల సమస్యలను వదిలి మాఫియా రాజకీయాలు చేస్తున్నారుఅన్నారు, కాంగ్రెస్ పార్టీని మనోహర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించింది తాండూరు ప్రజలు ఇసుక మాఫియాకు ఎర్రమట్టి మాఫియాకు అడ్డగా మార్చడానికి కాదని అన్నారు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడం జరిగిందని విమర్శించారు,తాండూరు నియోజకవర్గంలో కానీ యాలాల మండల పరిధిలో గత రెండు సంవత్సరాల పాలల్లో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయని అన్నారు,

దీని మూలంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు,ప్రభుత్వం కనుసైగల్లో అధికార యంత్రాంగం పనిచేయడం ఏంటని ప్రశ్నించారు ఒకవైపు యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోవడం లేదన్నారు అధిక వర్షాలు కురిసి పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించిన దాఖలాలు లేవన్నారు,

గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుతం ఎటువంటి అభివృద్ధి జరగడం లేద అనిన్నారు, ఈ కార్యక్రమంలో యాలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు వడ్డే రాములు పార్టీ మండల సీనియర్ నాయకులు కృష్ణ కుమార్,రఘురెడ్డి శేఖర్ రెడ్డి, లాలు ముదిరాజ్, విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపై కుట్ర

మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):** కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేఆర్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తుదన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించాలని చూస్తున్నారు. ప్రజా సమస్యల పైన కాకుండా కేవలం కాళేశ్వరం పైన చర్చలు జరపడం మరియు సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం వంటివి చేసి పూర్తిగా ప్రాజెక్టును మూసి వేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. బీజేపీ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ కలిసి కాళేశ్వరంపైన చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు సహించరని తెలిపారు. ప్రజలు త్వరలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాలాల మాజీ ఎంపీపీ గుప్తా కుటుంబాన్ని పరామర్శించిన మహేందర్ రెడ్డి

● పలువురితో కలిసి వెళ్లిన చీఫ్ విఫ్ పట్నం



గుప్తా కుటుంబాన్ని పరామర్శించిన పట్నం

**తాండూరు మేజర్ న్యూస్ :(సెప్టెంబర్ 1)** తాండూరు నియోజకవర్గంలోని యాలల మండలం మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా కుటుంబాన్ని సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వచీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. గుప్తా మాతృ మూర్తి సరోజనమ్మ మరణించడం తో, విషయం తెలుసుకున్న పట్నం తాండూరు టౌన్ లోని గుప్తా నివాసానికి వెళ్లి ఆమె పార్థి వ దేహానికి పూల మాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా మహేంద ర్ రెడ్డి బాలేశ్వర్ గుప్తాతో పాటు వారి కుటుంబాన్ని పరామర్శించారు. పట్నం వెంట సీనియర్ నేతలు పురుషోత్తం రావు, డాక్టర్ సంపత్ కుమార్, సిద్రాల శ్రీనివాస్, రాజ్ శేఖర్, భగవాన్, తో పాటు పలువురు ఉన్నారు.

## ఆకట్టుకున్న నవీన ఆదర్శ విద్యార్థుల నృత్యాలు



**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 1):** వినాయక చవితిని పురస్కరించు కొని కొడంగల్ పట్టణంలోని వార్డుల్లో కొలువుదీరిన గణనాథులు నిత్య పూజలందుకుంటున్నారు. ఆదివారం రాత్రి స్థానిక లాహోటీ కాలనీలో వినాయక మండపం దగ్గర నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. భక్తి పాటలు, వినాయకుడి ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష తదితరులు పాల్గొన్నారు.

## లక్షల వ్యయం.. ఫలితం శూన్యం!

డబిల్యూర్ ఎక్స్‌రోడ్డులో ఐమాస్ లైట్లు పనిచేయక ఇబ్బందులు

**మేడ్చల్ మేజర్ న్యూస్, (సెప్టెంబర్,1):**



ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్యూర్ ఎక్స్‌రోడ్డులో రోజూ వేల సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. సమీపంలోని కంపెనీలలో వందలాది మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఐమాస్ లైట్లు ఇప్పుడు పనికిరావట్లేదు. అధికారులు ఏర్పాటు చేసిన లైట్లు నిర్వహణ మరిచిపోవడంతో రాత్రివేళ చిమ్మచీకట్లో మహిళా కార్మికులు, కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి పక్కనే ఈ ప్రాంతం ఉండటంతో సరైన వెలుతురు లేకపోవడం వల్ల వాహనదారులు ప్రమాదాల బారినపడే పరిస్థితి నెలకొంది.కావున ఈకైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, పనిచేయని లైట్లను రిపేరు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## – మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి









కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 1): ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని షాద్‌నగర్–పరిగి రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని షాద్‌నగర్–పరిగి రోడ్డు గుంతలు పడి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనే విషయాన్ని తాము షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకు పోవడంతో తాత్కాలిక మరమ్మత్తుల కోసం ఆర్ అండ్ బీ నిధులు 65 లక్షలు మంజూరు చేయించారని, ఈ నిధులతో మరమ్మత్తులు చేయించడం జరుగుతుందని, అలాగే షాద్‌నగర్ చౌరస్తా నుంచి జిల్లేడ్–చౌదరిగూడ మండల పరిధిలోని లాల్‌పహాడ్ వరకు ఉన్న బీటి రోడ్డులో ఏర్పడిన చిన్న చిన్న గుంతలను పూడ్చడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని షాద్‌నగర్–పరిగి రోడ్డు పక్క నుంచి మురుగునీరు వెళ్లేందుకు ప్రత్యేకంగా కాలువ తీయడం జరుగుతుందని, దీంతో పాటు రోడ్డు ఎత్తును పెంచడం జరుగుతుందని, దీని వల్ల తాత్కాలికంగా వాహనదారులకు ఇబ్బందులు తప్పుతాయని తెలిపారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### విద్యార్థుల సమస్యలను తీర్చుతాం

మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను తీర్చుతామని కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించిన భోజనాన్ని పరిశీలించారు. భోజనం ఎలా ఉంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పక్కనే గ్యాస్ గోదాం ఉండడంతో ఇబ్బందులు ఉన్నాయని, పాఠశాల ముందర ఉన్న గ్రౌండ్‌కు వెళ్లేందుకు షాద్‌నగర్–పరిగి రోడ్డును దాటాల్సి ఉంటుందని, లాల్‌పహాడ్ నుంచి వచ్చే వాహనాలు చాలా స్పీడ్‌గా వస్తుంటాయని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, పాఠశాల గదుల్లో కింద కూర్చోవలసి వస్తుందని, తమ సమస్యలను తీర్చి, సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కోరారు. పాఠశాలలో నెలకోన్న సమస్యలను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో తీర్చుతామని విద్యార్థులకు కృష్ణారెడ్డి హామి ఇచ్చారు. పాఠశాలను ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి షిప్టు చేస్తే ఇబ్బందులు ఏర్పడుతాయని, అందువల్ల పాఠశాలను ఇక్కడే ఉంచాలని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్ అండ్ బీ ఏఈ రాజశేఖర్, కొందుర్గు పంచాయితీ కార్యదర్శి సురేఖ, నాయకులు కందుకంల రాములు గౌడ్, బి రవి, మంగులాల్‌నాయక్, పురుషోత్తంరెడ్డి, చేవెళ్ల కృష్ణయ్య, కోయల నర్సింలు, జి సుదర్శన్ గౌడ్, నర్సింలు, ప్రసాద్, యాదయ్య, రవీందర్‌రెడ్డి, పి రాజు గౌడ్, కె దశరథం, విక్రంరెడ్డి, బుచ్చయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ లడ్డు దక్కించుకున్న అర్జున్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 01) ః గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వాడవాడలా గణపయ్య భక్తులతో నిత్య పూజలు అందుకుంటున్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలంపాటలో గ్రామానికి చెందిన బొమ్మడి అర్జున్ రెడ్డి రూ. రూ. 1లక్ష 86వేలకు దక్కించుకున్నారు. విఘ్నేశ్వరుని లడ్డు దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉందని, విఘ్నేశ్వరుని ఆశీస్సులు తమపై ఎల్లప్పుడు ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శేరి పెంటారెడ్డి, నాయకులు ఉమాశంకర్‌రెడ్డి, సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

## యాదాద్రి కాలనీలో ఘనంగా గణనాథుడి నిమజ్జన కార్యక్రమం




గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యాదాద్రి కాలనీలో ఆదివారం గణేష్ నిమజ్జనం కార్యక్రమం కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. లంబోదరుడి నిమర్జనం సందర్భంగా లడ్డు ప్రసాదాన్ని కమిటీ సభ్యులు వేలం వెయ్యగా 1,31,116 లక్షలకు బాలరాజ్ గౌడ్ దక్కించుకున్నారు. గణనాథుడి పట్టు వస్త్రాలను 43,516 వేలకు చిరు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ యాదాద్రి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్నేశ్వరుడి కటాక్షం ప్రజలందరికీ ఉండాలి : మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01 ): విఘ్నాలను తొలగించె విగ్నేశ్వరుడి కటాక్షం ప్రజలందరికీ ఉండాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. పట్టణంలోని రచ్చకట్ట వద్ద మార్కండేయ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ ఉత్సవ మండపాన్ని సోమవారం గుర్రం కేశవులు సందర్శించారు, ఈ సందర్భంగా మార్కండేయ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఆయన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ నాయకులు, మార్కండేయ దేవస్థానం కమిటీ చైర్మన్ బాలకృష్ణ, మార్కండేయ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మామిడి శెట్టి రవి, నాయకులు కోట అశోక్, రవి, మహేష్, తిరుపతయ్య, నిరంజన్, రాఘవేందర్, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాధులను తొలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## మా పూర్వీకుల అస్తికలు ఇప్పించాలని దళిత మహిళ ఆవేదన





మహేశ్వరం,మేజర్‌న్యూస్ (సెప్టెంబరు1): సమాధులను తొలిగిం చిన రియల్‌టర్ పై చర్యలు తీసుకో వాలని జన్యపగా బాలమాణి కోరారు. మండలంలోని డబిల్ గూడ గ్రామానికి చెందిన జన్యపగా బాలమాణికి సర్వే నెంబరు 24లో 5ఎకరాల భూమి ఉంది, అందులో 2006 సంవత్సరంలో 3ఎకరాల 5 గుంటల భూమి అమ్మగా మిగతా ఎకరా 35 గుంటల భూమి తన పేరు మీద ఉండగా అందులో గుంట భూమిని సమాధుల కోసం వదులుకున్నట్లు అమె పేర్కొన్నారు.ఆదివారం రాత్రి రియల్ ఎస్టేట్ వ్యాపారి మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్ రవి వర్మ మరి కొంత మంది వ్యక్తులు తమ పూర్వీకుల అత్త,మామ సమాధులతో పాటు తన భర్త సమాధిని రాత్రికి రాత్రే దౌర్జన్యంగా తొలగించారు.మేము దళితులమని ఏమి చేయాలేమనే మామ్మాల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు.మా పూర్వీకుల అస్తికాలు ఇప్పించి సమాధులు తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పాత పెన్షన్ అమలు చేయాలని ఉద్యోగులు నిరసన



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, గెజిటెడ్ అధికారులు,ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం పెన్షన్ విద్రోహ దినాన్నిపాటిస్తూ కందుకూరు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీనేష్ కుమార్, నోరి, వెంకటేష్,గోపాల్ నాయక్, ఇస్మాయిల్, కుశాల్ జమ, నాగార్జునరావు, వెంకటప్ప, శాంతి శ్రీ,మహేష్, సైదమ్మ, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసమర్థత పాలనతో రైతన్నల అవస్థలు: షర్ఫుద్దీన్ హమేద్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అసమ ర్థత పాలనతో రైతన్నలు యూరి యా కోసం అవస్థలు పడుతు న్నారని జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్ల రైతులు యూరియా కోసం గంటల తరబడి క్యూలైన్లో పడిగాపులు కాస్తూ గోసపడుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడం, కేంద్రంతో సమన్వయ వైఫల్యం, బ్లాక్ మార్కెటింగ్ ను నిరోధించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో ఆలోచించి రైతులకు యూరియా కొరత రాకుండా చూశారన్నారు. గత ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో ఖరీఫ్, రబి సీజన్లకు ముందే రాష్ట్రవ్యాప్తంగా యూరియా డిమాండ్ ను అంచనా వేసి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి రైతులకు సకాలంలో యూరియా అందే విధంగా కృషి చేశారన్నారు. బ్లాక్ మార్కెటింగ్ నిరోధించేందుకు డీలర్ల పై కఠిన నిఘ ఉంచి, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ చేసి, యూరియా కొరత లేకుండా చూశారన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ వంటి స్థానిక యూనిట్ల నుంచి ఉత్పత్తిని పెంచడంతోపాటు, చైనా, ఒమన్ వంటి దేశాల నుంచి ఖరీఫ్, రబీ పంటలకు ముందస్తుగా యూరియా దిగుమతులు చేసుకొని, ఆనాటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు రైతులకు ఇబ్బంది కలగకుండా చూశారని గుర్తు చేశారు. ఇకనైనా ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించి, రైతన్నలకు అండగా నిలవాలని షర్ఫుద్దీన్ హమేద్ కోరారు.

# ఘనంగా గణనాథుని నిమజ్జనం

- **ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలనీవాసులు**
- **వేలంపాటలో లడ్డును దక్కించుకున్న భక్తుడు ఉడుత ఆనంద్**

**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 1):**
ఘనంగా గణనాథుని నిమర్జనం నిర్వహించిన రాజీవ్ గృహకల్ప కాలనీ వాసులు. గత ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు సోమవారం నిమర్జనికి బయలుదేరారు. ప్రత్యేకంగా మండపాలు, పూజలు జరుగగా కాలనీ వాసులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గృహకల్పలో గణనాథుని గత ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు సోమవారం మధ్యాహ్నం మండపం నుంచి ప్రత్యేక వాహనంలో తరలివెళ్లి నిమర్జనం అయ్యారు. గత ఐదు రోజులుగా గణనాథుని సన్నిధిలో పూజలు అందుకున్న గణనాథుని చేతిలోని స్వామివారి లడ్డును వేలంపాటలో ఉడుత ఆనంద్ కుటుంబ సభ్యులతో కలిసి వేలం పాట పాడి 1,40000లకు లడ్డును దక్కించుకున్నారు. స్వామి వారి నిమర్జనం సంద ర్భంగా నిర్వహించిన వేలంపా టలో లడ్డు



మా కుటుంబానికి దక్కడం చాలా సంతోషంగా ఉందని ఉడుత ఆనంద్ ఆనందం వ్యక్తం చేశారు. వినాయకుని లడ్డు మా కుటుంబానికి లభిం చడం వల్ల లడ్డు ప్రసాదాన్ని చుట్టుపక్కల బంధు వులకి స్నేహితులకు లడ్డును పంచి ఆనంద భరితులైనారు. లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న వారికి అష్టైశ్వ ర్యాలు సుఖశాంతులు సమృద్ధిగా కలుగుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- **డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి**



**లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు.**

**వికారాబాద్ డెస్క్ ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):**
ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ, కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా అర్హులందరికీ పథకాలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, కాంగ్రెస్ మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, చెలిమిళ్ల ఆనందం సుంకిరెడ్డి కృష్ణరెడ్డి, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, రికార్డు అసిస్టెంట్ పావని, స్థానిక నాయకులు రాములు, ఐలగారి కృష్ణయ్య, వెంకటయ్య, యాదయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ జర్నలిస్టుల స్థలంలో పల్లె దవాఖాన నిర్మాణాల ఆపాలి...

**తహసీల్దార్ గాయత్రికీ వినతి పత్రం అందజేసిన దౌల్తాబాద్ మండల జర్నలిస్ట్లు**

**దౌల్తాబాద్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 01):**
గత ప్రభుత్వ హయాంలో మండలంలోని జర్నలిస్టులకు చంద్రకల్ గ్రామంలోని సర్వే నంబర్ 29లో ఒక ఎకరం ప్రభుత్వ భూమిని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం 2023లో తహసీల్దార్ కేటాయించారు. లేఅవుట్ చేసి 15 మంది జర్నలిస్టులకు పట్టాలు పంపించేశారు జర్నలిస్టులకు పట్టాలు పంపిణీ చేసిన స్థలంలో పల్లె దావకాన నిర్మాణాలు చేపడుతున్నారని మండల జర్నలిస్టులో తహ సీల్దార్ గాయత్రికి వినతిపత్రం అందజేశారు. అందుకు తహసీల్దార్ సానుకూ లంగా స్పందిస్తూ వెంటనే చంద్రకళ గ్రామానికి వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ గాయత్రి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు పల్లె దావకాన నిర్మాణం పనులను నిలిపివేసి పక్కనే ఖాళీ స్థలంలో పల్లె దవఖాన నిర్మాణానికి చర్య తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దవారి



సునీల్ జర్నలిస్టులు మల్కయ్య గౌడ్.మహిపాల్ రెడ్డి మధుసూదన్ గౌడ్ గోపాల్ గౌడ్ శివశంకర్ హన్మంత్ అక్రమ పాషా శ్రీనివాస్ రాజప్ప రాకేష్ షఫీ వీరేష్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి వీరస్వామి



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):** సాగు చేసిన పంటలను రైతులు వ్యవసాయ శాఖ వద్ద నమోదు చేసుకోవాలని కుల్కచర్ల మండల వ్యవసాయ అధికారి వీరస్వామి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతాంగం సాగు చేసిన పంటల వివరాలను ఆగస్టు 26 నుంచి నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి వారి పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట నమోదు అనేది రైతు భరోసాకి తప్పనిసరి చేసినందున రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పంట నమోదు అక్టోబర్ 25 లోపు చేయించుకోవాలని పేర్కొన్నారు.

# గాజీపూర్‌లో బోజ్జ గణపయ్యకు ఘనంగా పూజలు

## భక్తులకు అన్న ధానం



మండల మాజీ కో– ఆక్షన్ సభ్యుడు నషీర్‌ను సన్మానం చేస్తున్న గ్రామస్థులు





పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో గణపయ్యకు పూజలు చేస్తున్న భక్తులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):**
బోజ్జ గణపయ్యకు (సోమవారం) ఆరవ రోజు భక్తులు గాజీపూర్, పెద్దేముల్,నాగులపల్లి, బుద్దారంతో పాటు పలు గ్రామాలల్లో భక్తులు ఘనంగా పూజలు చేపట్టారు. వినాయక మంతపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి అన్న ధాన కార్యక్రమాలు నిర్వహించారు.వాడ వాడన ప్రతిష్టించిన గణపయ్యలకు భక్తులు ఉదయం, సాయంత్రం పురోహితు లచే ప్రత్యేక పూజలు చేయించారు. పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో ప్రకాష్‌రెడ్డి వినాయకుడికి పూజలు చేసి గ్రామ ప్రజలకు, భక్తులకు అన్నధానం చేశారు.ప్రతి ఏటా గ్రామంలో అన్నధాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియచేశారు. మండలంలోని కోన్ని గ్రామాలల్లో వినాయక నిమర్జనం చేపట్టగా, మరి కోన్ని గ్రామాలల్లో తోమ్మిది, 11రోజులకు వినాయక నిమజ్జనం చేయడం జరుగుతుందని పలు గ్రామాల భక్తులు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల కో– ఆక్షన్ సభ్యుడు నషీర్, తడకల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, రవి, కృష్ణ, వెంకటయ్యతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గోన్నారు.

# వైద్య పరీక్షలు చేయించుకోవాలి



**బషీరాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్ 01)**
బషీరాబాద్ మండలం పరిధిలోని రెడ్డి ఘనాపూర్ గ్రామం లో టీబీ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు బషీరాబాద్ మండల పరిధిలోని రెడ్డి ఘనాపూర్ గ్రామంలో నవల్గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీబీ ముక్త అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయవ్యాధి, రక్తపోటు, హెచ్ఐవి, ధూమపానం, మధుమేహం వంటి వ్యాధు లపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ సర్ మాట్లాడుతూ. ఎక్రే పరీక్షకు 20 మందికి పంపించినట్లు తెలిపారు. 15రోజులకు పైబడిన వారికి దగ్గు, ఆయాసం, ఛాతినొప్పి, జ్వరం, బరువు తగ్గుట వంటి లక్షణాలు ఉన్నవారు తప్పని సరిగా తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీ ఉన్న ప్రతి ఒక్కరు తెమడ పరీక్ష చేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ గోపాల్, (MLHP) మౌనిక, అనిత, స్వప్న (ANM) విమల, ఆశాకార్యకర్తలు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ.51వేలకు లడ్డు దక్కించుకున్న... ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



పెద్దేముల్ మండల మంబాపూర్‌లో నారాయణరెడ్డికి లడ్డు అందచేస్తున్న భజన మండలి భక్తులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):**
ఐదు రోజుల పాటు నవరాత్ని ఉత్సవాలలో భాగంగా పూజలు అందుకున్న లడ్డును అదివారం రాత్రి పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి రూ.51 వేలకు లడ్డును దక్కించుకున్నాడు. గత ఏడాది కూడ నారాయణరెడ్డి లడ్డు వేలంలో పాల్గోని లడ్డును దక్కించుకున్నట్లు గ్రామ ప్రజల ద్వార తెలసింది. ఈ ఏడాది కూడ మంబాపూర్ గ్రామంలోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన లడ్డును దక్కించుకోవడం జరిగిందని తెలియచేశారు.

ప్రతి ఒక్కరు కుల మతాలకు అతీతంగా వినాయక చవితి, రంజాన్, క్రిష్టమస్, దసరాతో పాటు పలు పండుగలను జరుపుకోవాలని నారాయణరెడ్డి తెలియ చేశారు. ప్రతి సంవత్సరం పూజలు అందుకున్న వినాయకుడి లడ్డును నారాయణరెడ్డి దక్కించుకోవడంతో ఆయనను గ్రామస్థులు సన్మానం చేశారు. వినాయక పండుగలతో పాటు గ్రామంలో ఏ పండుగలు జరుపుకున్న తమ వంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. మంబాపూర్ గ్రామ ప్రజలు ఎప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు.

# బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్



**బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.ఆర్. కృష్ణ ముదిరాజ్,**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01)**: బీసీ రిజర్వేషన్ల విషయంలో 42 శాతం పెట్టడానికి ఇష్టం లేక ప్రభుత్వం అనేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.ఆర్ కృష్ణముదిరాజ్ పేర్కొన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే గవర్నర్ సంతకం పెట్టకపోతే సుప్రీంకోర్టులో మండమాస్ పిటిషన్ వేయవచ్చు అని అన్నారు. లేదా మరోసారి రేపటి నుంచి జరిగే అసెంబ్లీ సమావేశంలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి తీర్మానం చేస్తే చట్టం తయారవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకు పెంచడానికి ఇష్టం లేక కేంద్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తుందన్నారు. ప్రధానమంత్రిని కలవడానికి ప్రయత్నం చేయలేదు, వాళ్ళ పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్ లో చర్చ చేయలేదు ప్రభుత్వానికి ఆ ఆలోచన లేదని అన్నారు. రకరకాలుగా ప్రజలను తప్పుతావా పట్టిస్తూ మోసం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఏ ఒక్క విధానం సక్రమంగా లేదన్నారు. అసెంబ్లీలో బిల్లు పాస్ అయిన తర్వాత గవర్నర్ ఆమోదం పొంది, జీవో జారీ చేసి ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే సరిపోయేదని అన్నారు. అప్పుడు ఎవరైనా కోర్టుకు వెళితే కోర్టులో గెలిస్తే ఎన్నికలు జరపచ్చు అని తెలిపారు. గెలవకపోతే రాజ్యాంగ సవరణ కోసం పోరాడవలసి ఉంటుందని తెలిపారు. అలా చేయకుండా రాష్ట్రపతి అని, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో పెట్టాలని రకరకాల వాదనాలతో ప్రజలను తప్పుతోవ పట్టించి కేంద్రంపై నెట్టి వ్యతిరేకత పెంచుతూ జాప్యం చేసి - ప్రజలను మైకంలో ఉంచి చివరకు పార్టీ పరంగా అంటూ మొదటికి తెచ్చారు. ఎన్నో ప్రత్యామ్నాయ పద్దతులుగా ఉండగా మంత్రివర్గ సంఘంయని, పార్టీ పరంగా అని ఇంకా జాప్యం చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేక సమస్య పక్కదారి పట్టించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుందన్నారు. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమై న - చట్టపరమైన ఆధారాలున్నాయన్నారు.

# ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్‌కు టికెట్ కేటాయించాలి

## యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 01)**: జూబ్లీహిల్స్‌లో జరగబోమే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా యాదవ సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్‌కు టికెట్ ఇచ్చి యాదవ సామాజిక వర్గాన్ని గౌరవించాలని యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామోదర్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని యాదవ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అత్యదిక శాతం జనాబా యాదవ సామాజిక వర్గానిదేనని జనాభా ప్రాతిపదికన అంత సంఖ్యలో రాజకీయ పార్టీలు యాదవులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నవీన్ యాద వ్‌కు టికెట్ కేటాయించడమే కాకుండా ఆయనను గెలిపించి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. పిలిస్తే పలికే నాయకుడిగా పేరు పొందిన నవీన్‌యాదవ్ గతంలో ఎంఐఎం అభ్యర్థిగా మూడు సార్లు పోటీ చేశారని గుర్తుచే శారు. ఈ



సమావేశంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజన్ యాదవ్, తిరుమలేశ్ యాదవ్, చెన్నకేశవులు యాదవ్, సాయి యాదవ్, మల్లేష్ యాదవ్, ఆనంద్ యాదవ్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఇచ్చిన వారికి ఇంటి ఇళ్ల స్థలాలు చూపించాలి



నేదునూరులో ఇంటి స్థలాలు చూపించాలని అబ్దిదారులు

**కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 01)**: పట్టా సర్టిఫికెట్ ఇచ్చిన వారికి ఇళ్ల స్థలాలు చూపించాలని సీపీఎం మండల కమిటీ సభ్యులు అంకగళ్ళ కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం కందుకూరు మండలం నేదునూరు గ్రామ అక్బర్‌జ రెవెన్యూ పరిధిలోని 9 వ సర్వేనంబర్‌లో గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు భూమిలోకి సీపీఎం పార్టీ గ్రామ కార్యదర్శి మిద్దె యాదయ్య ఆధ్వర్యంలో లబ్దిదారులు వెళ్లారు. ఈసందర్భంగా కుమార్ మాట్లాడుతూ... గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 150 మందికి 60 గజాల చొప్పున ఇంటి స్థలం కేటాయిస్తూ పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారని పేర్కొన్నారు. పేరుకు మాత్రమే సర్టిఫికెట్లు ఇచ్చారు కాని ఇళ్ల స్థలాలు చూపించలేదని అన్నారు. అధికారుల చుట్టు ఎన్ని సార్లు తిరిగిన స్థలాలు చూపించకుండా దాటవేశారని తెలిపారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న సర్వేచేసి ఇళ్ల స్థలాలు చూపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సాయిలు, వంగూరు యాదయ్య, కె.రాములు, చెన్నయ్య, రాములు, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 86 ఫిర్యాదులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01)**: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 86 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్,సుధీర్ ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కొడంగల్ కాడ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# నవద్గీ రైల్వేస్టేషన్లో త్వరలో ట్రైన్ నిలపడం సాధ్యం

## ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**బషీరాబాద్ మేజర్ న్యూస్ సెప్టెంబర్ 01)** బషీరాబాద్ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి.తో కలిసిన కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్, ఈ సందర్భంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,మాట్లాడుతూ స్థానికంగా ప్రజల అవసరాలకు తగ్గట్టు కేంద్రం నిధులు విడుదల చేసిందన్నారు. అదేవిధంగా నవద్గీ రైల్వేస్టేషన్లో త్వరలో ట్రైన్ నిలపడం జరుగుతుందన్నారు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజి

- బాస్ పల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం
- పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవట్లేదని గ్రామస్తుల ఆవేదన



రోడ్డుపై పారుతున్న మురుగు నీరు.

దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): దోమ మండల పరిధిలో ని బాస్ పల్లి గ్రామ ప్రధాన చౌరస్తా వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ లీకే జీ కావడంతో రోడంత జలమాయమై వాహ న దార ు లక ు ఇబ్బందిగా మారుతుం ది. ఆ నీరు రోడ్డుపైకి వెళ్లి పెద్ద నీటి గుంత ఏర్పడుతుందని అలాగే నీరు లీకేజీ అయినా పైప్ లైన్ లోకి మురుగు నీరుచేరి మంచినీరు కలుషితం కావడంతో అదే నీరు తాగాల్సి వస్తుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి పలు మార్లు విన్నవించిన పైప్ లైన్ లీకేజీ బాగు చేయడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే సీజనల్ వ్యాధులు,వైరల్ ఫీవర్స్ బాధపడుతున్నమని, ఇలా మంచి నీరు కూడా కలుషితమై రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని,ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)**: జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ ప్రభుత్వ పాఠశాల సమీపంలో శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథ సేవలో పాల్గొన్న యువకులు. ఈ సందర్భంగా శివసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ. గణేష్ నవరాత్రులను ఎంతో భక్తితో నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఏటా విగ్నేశ్వరుని ఆశీర్వాదంతో వివిధ రూపాలలో గణేశుని నెలకొల్పుతున్నామని తెలిపారు.

# ఎదులాబాద్ చెరువును కబళించిన కాలుష్యం

**● 30 లక్షల రూపాయల చేపల మృతి ● మత్స్యకారుల ఆవేదన**





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఘట్కేసర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 1):** చర్లపల్లి పరిశ్రమలు, డంప్‌యార్డ్ నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా ఎదులాబాద్ చెరువు తీవ్రంగా ప్రభావితమైంది. చెరువులో చేపలు గాలివాసన తట్టుకోలేక ఎగబాకి చనిపోవడంతో మత్స్యకారులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. దాదాపు 30 లక్షల రూపాయల విలువైన చేపలు మృత్యువాత పడటంతో జీవనాధారం కోల్పోయామని వారు వాపోయారు.

ఈ ఘటనపై బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి సోమవారం చెరువును ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం పరిస్థితిని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు వీడియో కాల్ ద్వారా వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ – "ప్రతి ఏడాది మత్స్యకార సోదరులు లక్షల రూపాయల నష్టాన్ని భరిస్తున్నారు. ఈ కలుషిత జలాల ప్రభావంతో పశువుల పాలు కూడా కలుషితం అవుతున్నాయి. రైతులు కూడా పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పాలకులు, ఎమ్మెల్యేలు మాత్రం మొద్దు నిద్రలో మునిగిపోయి ప్రజల ఉసురు పోసుకుంటున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ETP) ఏర్పాటు చేసి ఈ కాలుష్య జలాలను శుద్ధి చేయాలని, కాలుష్య పరిశ్రమలను ఈ ప్రాంతం నుండి తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మత్స్యకారుల అధ్యక్షుడు వెంకటేష్, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మండల కార్యదర్శి రమేష్ నాయుడుతో పాటు బాధిత మత్స్యకారులు పాల్గొన్నారు.

# విలీనానికి ముందు రికార్డు కాని పనుల ఎంబీ బుక్స్ - కాంట్రాక్టర్ల వినతి

**● బకాయి బిల్లులు విడుదల చేయాలని కలెక్టరేట్ ప్రజావాణిలో వినతిపత్రం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 1):**
కీసర మండలంలోని గ్రామ పంచాయతీలు నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలలో విలీనం కావడానికి ముందే పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనుల ఎంబీ బుక్స్ (మెజర్‌మెంట్ బుక్స్) పూర్తిగా రికార్డు కాకపోవడంతో కాంట్రాక్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై వారు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తాకు వినతిపత్రం సమర్పించారు.
కాంట్రాక్టర్లు ఇప్పటికే తమ చేసిన అభివృద్ధి పనులకి సంబంధించిన బకాయి బిల్లులు ఇవ్వాలని కోరుతూ, వినతిపత్రం అందజేశామని అదనపు కలెక్టర్‌కు తెలిపారు. అలాగే చేర్చని కొన్ని ఎంబీ రికార్డ్ బుక్స్ తమ వద్ద ఉన్నాయని, వాటిని కూడా రికార్డుల్లో చేర్చాలని కోరుతూ సమర్పించారు.
అయితే, దీనిపై అదనపు కలెక్టర్ ప్రతికూలంగా స్పందిస్తూ – "ఈ రికార్డులు మీకు ఎవరు ఇచ్చారు? ఎందుకు మీ వద్ద ఉంచుకున్నారు?" అని ప్రశ్నించారు. వెంటనే కాంట్రాక్టర్ల వద్ద ఉన్న రికార్డులను స్వీకరించి ఇంచార్జ్ డిపివో సాంబశివరావుకు అందజేశారు. తాము అందజేసిన పనుల రికార్డులను గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగన్న ఇచ్చారని కాంట్రాక్టర్లు అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కాంట్రాక్టర్లకు రికార్డులు ఎందుకు ఇచ్చారని అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రస్తుతం అభివృద్ధి పనుల ఎంబీ బుక్స్ పూర్తి స్థాయిలో రికార్డు చేయబడినందున, రికార్డ్‌లలో చేర్చి, వాటికి సంబంధించిన బకాయి పేమెంట్లు తక్షణమే విడుదల చేయాలని కాంట్రాక్టర్లు విజ్ఞప్తి చేశారు. ఈ వినతిని ఎస్. నర్సింహాచారి, ఏ. సుబాష్, పి. శ్రవణ్‌రెడ్డి, ఈ. కృష్ణ, ఆర్. రామ్‌రెడ్డి తదితర కాంట్రాక్టర్లు సమర్పించారు. సమస్యను పరిష్కరించి తమ బకాయిలు చెల్లింపులు జరపాలని వారు అధికారులను కోరారు.

## త్వరలో మేడ్చల్ జిల్లాకు 14 కొత్త గ్రంథాలయాలు

**మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి**




**శామీర్ పేట, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 01):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు త్వరలోనే 14 కొత్త గ్రంథాలయాలకు అనుమతులు రాబోతున్నాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం శామీర్ పేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,....... మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రస్తుతం 18 గ్రంథాలయాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయని, జనాభా ప్రాతిపదికన జిల్లాకు మరో 14 కొత్త గ్రంథాలయ శాఖల అనుమతి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. గతంలో ఇక్కడ ఎంపీగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో త్వరలోనే అనుమతులు రాబోతున్నాయన్నారు. కీసర మండలంలో మధ్యంతరంగా ఆగిపోయిన గ్రంథాలయ భవనాన్ని, అలియాబాద్ దేవరయంజాల్‌లో నిర్మించిన నూతన గ్రంథాలయ శాఖలను త్వరలోనే ప్రారంభించడం జరుగుతుం ది అని అన్నారు. పాఠకులకు అవసరమయ్యే పుస్తకాల అన్నిటిని సమకూర్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసకాయల వెంకటేష్ పాల్గొన్నారు.

## కిష్టాపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 1) :**
మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డ్ కిష్టాపూర్ గ్రామంలోని వీకర్ సెక్షన్ కాలనీ, అర్చన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డెం గారి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ, మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ లో గల వీకర్ సెక్షన్, అర్చన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వ్యవస్థ సీసీ రోడ్ల నిర్మాణం లేకపోవడంతో నిర్మాణ పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూడూరు సొసైటీ మాజీ డైరెక్టర్ వేముల సత్యనారాయణ రెడ్డి, స్థానిక నాయకులు తొంట యాదయ్య, వేముల నాగిరెడ్డి, అర్చన కాలనీ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, టైలర్ రాజు, వేముల రంజిత్ రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పరంగా బీసీలకు 42 శాతం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు

**● కాంగ్రెస్ యువ నాయకులు క్రిష్ణ యాదవ్**



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): తెలంగాణ ప్రదేశ్ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన నిర్ణయం పట్ల ఉదన్ రావు పల్లి కాంగ్రెస్ యువ నాయకులు క్రిష్ణ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ రిజర్వేషన్ అమలు దిశగా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వికారాబాద్ జిల్లా డీసీసీబి అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు వారి వాటా రాజకీయ అవకాశాలు కల్పించాలనే రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణలో నెరవేరుతున్నాయని అన్నారు.

## రైతులు పంట నమోదు చేసుకోవాలి

**● మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు**



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): దోమ మండలంలోని రైతులకు ఆగస్టు 26వ తారీకు నుంచి వానాకాలానికి సంబంధించి పంట నమోదు కార్యక్రమం ప్రారంభించబడిందని మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు తెలిపారు. మండలంలోని రైతులందరూ తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఇఓ) సంప్రదించి మీ యొక్క పంటను నమోదుచేయించు కోవాలన్నారు. అంతే కాకుండా ఈ సంవత్సరం డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయడం జరుగుతుందని వరి, మొక్కజొన్న, పత్తి, కంది మొదలగు పంటలను విక్రయించేటప్పుడు ఆన్లైన్ నమోదు తప్పనిసరి చేసినందున పంట నమోదు అనేది రైతు భరోసాకి తప్పనిసరి చేసినందున, రైతులందరూ కూడా పంట నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. జొన్న, మొక్కజొన్న, పెసర, రాగులు, పత్తి,మొదలగు పంటలను వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంట నమోదు అక్టోబర్ 25 లోపు చేయించుకోవాలన్నారు.

## ఘనంగా 'వికాస్' వినాయకుడి నిమజ్జనం...



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):**
వికారాబాద్‌లోని వికాస్ జూనియర్ కళాశాలలో ఐదు రోజులపాటు పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జనం సోమవారం మున్నూరు సోమారం చెరువులో జరిగింది. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ఉట్టి కొట్టి,ఆట పాటలతో,నృత్యం చేస్తూ గణ నాథుడి ఊరేగింపు సాగింది.అంతకు ముందు కళాశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ మాట్లాడుతూ ....కళాశాలలో 25 సంవత్సరాలుగా వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించి ఐదు రోజులు పూజలు చేసి నిమజ్జనం చేస్తూ వస్తున్నామని, అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా వినాయకుడి పూజ కార్యక్రమాలు చేశామని అన్నారు.విద్యార్థులలో విద్యతో పాటు ఆధ్యాత్మిక విలువలు పెంపొందించడానికి వినాయక ఉత్సవాలు దోహదం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి,రామచందర్, నర్సింహులు, కిష్టయ్య, ఉమారాణి, వరలక్ష్మి, వనిత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌ను కుభేర స్థానంలో నిలిపిన చంద్రబాబు

▶▶ ప్రజలవద్దకు సచివాలయాన్ని తెచ్చిన నాయకుడు

▶▶ టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు






షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 01): పరిపాలనా వ్యవస్థలో తనదైన ముద్ర వేసుకుని దేశ పరిపాలన వ్యవస్థకే దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచారని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కొనియాడారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని రామేశ్వరంలో గల రామలింగేశ్వర ఆలయంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మొదటి సారి ముఖ్యమంత్రి అయి నేటికి ముప్పై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు సిద్దించాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తూటి డిపి నాయకులతో కలసి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అకుంటిత దీక్షతో నిరంతరం పనిచేసిన ఏపి సీఎం చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరనీయమన్నారు. 1995 లో మొదటి సారి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి ఉమ్మడి రాష్ట్రంలో రెండు పర్యాయాలు, విభజిత రాష్ట్రంలో రెండు పర్యాయాలు ప్రజల అభిమానాన్ని చూరగొని ప్రజా నాయకుడిగా సేవలందిస్తున్న అపర చాణక్యుడు చంద్రబాబు అని కొనియాడారు. పరిపాలనపై మంచి పట్టు ఉన్న నాయకుడిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు శ్రమించే వ్యక్తిత్వం క లిగిన చంద్రబాబు పాలనకు ప్రజలు నిరంతరం అండగా నిలుస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి రంగంలో దూసుకుపోయే ప్రణాళికలు రచించి హైదరాబాద్ నగరాన్ని కుభేర స్థానంలో నిలిపిన గొప్ప నాయకుడన్నారు. దూరదృష్టితో అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు అందించగల ప్రపంచ మేధావి అని అభ్రిప్రాయపడ్డారు. ఆయన పాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేశారన్నారు. చంద్రబాబు గొప్ప పరిపాలన దక్షుడని, పాలనతో పాటుగా ప్రజల శాంతి బద్రతలను కాపాడటంతో ఆయనకు సాటి ఎవరూ రారన్నారు. ప్రజలకు, ప్రభుత్వ పాలనకు మద్య దూరం లేకుండా ఆయన ప్రవేశ పెట్టిన సంస్కరణలు భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నాడు హైదరాబాద్‌ను నేడు విభజన ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పతాన నడుపుతున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రిగా చంద్రబాబు పేరుగాంచాడన్నారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన వారిలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గందం ఆనంద్, నాయకులు మద్దెల కుమార్, ఏ లక్ష్మయ్య, కందూరి అంజయ్య, ఎస్ భూపతి రెడ్డి, ఎస్ వెంకటయ్య, ఎంసి రాజు తదితరులు పాల్గోన్నారు.

# కులమతాలకు అతీతంగా అన్నప్రసాద వితరణ

▶▶ నిర్వహించిన బిజెపి నాయకుడు మహమ్మద్ ఆరీఫ్

▶▶ ముఖ్య అతిథిగా హాజరైన బిసి కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : కులమతాలకు అతీతంగా అందరు కలిసి మెలిసి మానవత్వంతో ఉండాలని ఆరీఫ్ కోరారు. మండల పరిదిలోని వెల్జాల్ గ్రామంలోని బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ వర సిద్ది వినాయక స్వామి వారి సన్నిదిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బిజేపి నాయకులు ఆరీఫ్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా అన్నదాన వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిసి కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సాదక్ అల్లీ, బొడ్డు పల్లి వెంకటయ్య, మల్లేష్ గౌడ్, సుదర్శన్ ముదిరాజ్, శానమోని పాండు, బక్కి కుమార్, నీలకంఠ పాండు, పద్మ అనీల్, శేఖరాచారి, శేఖర్ రెడ్డి, బూత్ అద్యక్షులు కల్వకోలు యాదగిరి, అజి, రాము, బిజెపి నాయకులు రాఘవెందర్ గౌడ్, శ్రీశైలం, రవి, ఆంజనేయులు, కమిటీ సభ్యులు, నీరడి పాండు, తిరుపతయ్య, శ్రీను, సత్యం, రమేష్, శ్రీకాంత్, శేఖర్, ఆంజనేయులు, కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం...పుణ్యాకార్యం

★బాలాపూర్ గ్రామంలో గణనాథుని పూజలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01):వినాయక చవితి సందర్భంగా గణనాథుని మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పుణ్యాకార్యమని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాపూర్ గ్రామంలో ఆదివారం కురుమ సంఘం సహా వివిధ సంఘాల ఆధ్వర్యంలో వినాయకుడి పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలలో యేలిమేటి అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయనతోపాటు వంగేటి మధుసూదన్ రెడ్డి, ఏ శ్రీనివాస్, రాజేష్, ఠాగూర్ హాజరయ్యారు. అనంతరం కురుమ సంఘం తరఫున ఎక్క వెంకటేష్, ఇక సత్యనారాయణ ఎక్క మల్లేష్ కుండ కొమురయ్యలు ప్రతిష్టించిన గణనాధుని సేవలో పాల్గొన్నారు. హనుమాన్ యూత్ సంఘం తరఫున అఖిల్, చింటూ, భాను, క్రాంతి, చిన్ను, మనీష్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని పూజలో పాల్గొని, శివ గణేష్ యూత్ సభ్యుల తరపున గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, వినయ్ రెడ్డి, సమరసామిరెడ్డి, ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుని సేవలో, శ్రీరామ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో శ్రీరామ్, సుదర్శన్, కిరణ్, యాదగిరి, నరేష్




లు ప్రతిష్టించిన గణనాథుని సన్నిధిలో, హరిజన యువజన సంఘం తరఫున జె మహేష్, సుదర్శన్, జె భరత్, జె నిరంజన్,జె మధు,జె శివ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి మండపంలో, రామ్ సీత అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజేష్ సాయి, అంకిత్, రాహుల్ నెలకొల్పిన వినాయకుడి సేవలో, బాల గణేష్ యూత్ సంఘం తరఫున క్రాంతి కుమార్, నవీన్ కుమార్, తేజ, లోకేష్, సంతోష్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని సేవలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని సన్నిధిలో యూత్ సభ్యులు డప్పుల మేళం, జానపద కళారూపాలతో, వేడుకలు నిర్వహించగా, భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నవరాత్రుల్లో స్థానిక సంస్థల ఎన్నికల కలకల
# ఆశావాహులతో వినాయక మండపాలు కిటకిట






యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): ఈ నెల లోనే స్థానిక సంస్థల పోరు నిర్వహిస్తామని ప్రభుత్వ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ రావడంతో మండల కేంద్రంలో ఆశావాహులు తమ తమ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. ప్రజలు అందరూ ఒకచోట చేరే చోటు వారికి కలిసి వస్తుంది. వినాయకుడి నవరాత్రులు ఆశావాహుల్లో సంతోషాన్ని నింపుతున్నాయి. ప్రజలందరూ వినాయక మండపాల్లో అర్ధరాత్రి వరకు ఉండడం ఆశావాహులకు అనుకూలంగా మారింది. ఈ సందర్భంగా మేజర్ న్యూస్ తో పలువురు వినాయక మండప కార్య నిర్వాహకులు మాట్లాడుతూ... అన్నదానాలు, కమిటీ ఏర్పాట్లు, ప్రతి కాలనీల పెద్ద మనుషుల పరిచయ కార్యక్రమాలు ఆశవాహులు నిర్వహిస్తున్నారని, వినాయక మండపాల దగ్గర సులువుగా వారి పరిచయాలు జరుగుతున్నాయని తెలిపారు. నవరాత్రులు ముగిసే లోపు ఆశావాహులు ఓటర్లను ఆకర్షించే ప్రయత్నంలో ఉన్నారు. మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలో ఈ పండుగ వాతావరణం కనిపిస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా బీసీ వర్గాల్లో ని ఆశావాహులు ఉత్సాహం చూపిస్తున్నారని తెలిపారు.

# ఘనంగా బార్ అసోసియేషన్ గణనాథుని నిమజ్జనం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01) ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించి ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న వినాయకున్ని సోమవారం ఘనంగా న్యాయవాదులు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో విశేష పూజలు నిర్వహించిన వారు సాయంత్రం అసోసియేషన్ కార్యాలయం నుండి సురసముద్రం చెరువు వరకు భక్తి గీతాలు ఆలపిస్తూ ఊరేగింపు నిర్వహించిన అనంతరం చెరువులో గణనాథుని విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. అంతకుముందు నిర్వహించిన పెద్ద లడ్డు కు నిర్వహించిన వేలం పాటలో న్యాయవాది, ఆమనగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ రూ:10, 116, చిన్న లడ్డు ను బార్ అసోసియేషన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి,న్యాయవాది విజయ్ కుమార్ 1616 రూపాయలకు దక్కించుకున్నారు. లడ్డూలను దక్కించుకున్న వారిని ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి కొప్పు కృష్ణ,క్రీడా కార్యదర్శి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి వసుపుల మల్లేష్,సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ శర్మ, చిందం కృష్ణయ్య, జానకి రాములు యాదవ్ మల్లేష్ గౌడ్, మధు గౌడ్, గణేష్ గౌడ్, మహేష్, శివకుమార్, శ్రీనివాస్, శ్రీశైలం,నరేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01) ఎమ్మార్పీఎస్ నాయకుడు నరేందర్ ఆహ్వానం మేరకు నేక్నాంపూర్ లో గణనాథుడిని దర్శించుకున్న గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, ఏసీపి రమణ గౌడ్, ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి.

# ఓపీఎస్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## –పెద్దేముల్ మండల పీఆర్‌టీయు అధ్యక్షుడు పోల నవీన్‌కుమార్



పెద్దేముల్ మండల పీఆర్‌టీయు శాఖ నుండి హైద్రాబాద్‌కు భయలు దేరుతున్న పీఆర్‌టీయు ఉపాధ్యాయులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)**: హైద్రాబాద్ నగరంలో సోమవారం జరుగనున్న మహధర్నాకు సోమవారం పెద్దేముల్ మండల పీఆర్‌టీయు శాఖ అధ్వర్యంలో ఉపాధ్యాయులు భారీగ తరలి వెళ్లారు. హైద్రాబాద్ ఇందిర పార్కు వద్ద జరిగిన ధర్నా పాల్గోన్నారు. ఈ సందర్భంగా పెద్దేముల్ మండల పీఆర్‌టీయు మండల శాఖ అధ్యక్షుడు పోల ప్రవీన్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పెన్షన్ పథకాలు ఉద్యోగులకు ఉపయోగంగా లేవని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉపాద్యాయులకు ఉపయేగ కరంగా ఉన్నటువంటి ఓపీఎస్ పెన్షన్ విధానాన్ని అమలు పరుచాలని విజ్ఞాప్తి చేశారు. బడిలో ఉంటే వ్యక్తిగానే ఉంటారని, ధర్నాలో ఉంటే శక్తిగా మారుతారని చెప్పుకోచ్చారు. ఓపీఎస్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న డిమాండ్‌తో సోమవారం హైద్రాబాద్ ఇందిర పార్కు వద్ద మహధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్‌లను అమలు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల పీఆర్‌టీయు శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల బాద్యులు, ఉపాద్యాయులు తదిలరులు పాల్టోన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ మను చౌదరి



- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- 88 అర్జీలు స్వీకరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 1)**: ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, జాప్యం లేకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొత్తం 88 దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – "ఎంతో వ్యయ, ప్రయాసలతో ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి మన వద్దకు వస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది" అని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, దరఖాస్తుల పరిశీలనలో ఏ విధమైన జాప్యం చోటు చేసుకోకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



అదేవిధంగా తిరస్కరించబడిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలని కూడా కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీఆర్వో జేఎల్బీ హరిప్రియతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డీజేలతో ప్రజల శాంతికి భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

## వికారాబాద్ సీఐ భీమ్ కుమార్



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01)**: వికారాబాద్ పట్టణంలోని కమల నగర్ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం వినాయక నిమర్జనం సందర్భంగా కొందరు వ్యక్తులు గొడవకు దిగి, అక్కడి ప్రజల శాంతికి భంగం కలిగించారని దాంతో వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని వికారాబాద్ సీఐ భీమ్ కుమార్ తెలిపారు. వినాయక నిమర్జన ఆర్గనైజర్స్‌లు శాంతి యుతంగా అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రజల శాంతికి విఘాతం కలుగకుండా జరుపుకోవాలన్నారు. ప్రజా శాంతికి భంగం కలిగించిన విద్వేషాలు రెచ్చగోట్టినా, నిభందనలు ఉల్లంగించినా పోలీస్ వారు అట్టి ఇంచార్గిలపై చట్ట పర చర్య తప్పవన్నారు. నిమర్జనంలో డీజే అనుమతి లేదు, డీజేని వాడితే యజమానిపైన మరియు డీజే వాడిన నిమర్జనం పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# రైతులు పంట నమోదు చేసుకోవాలి..

## మండల వ్యవసాయ అధికారి తులసిరాం



**పూడూర్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 1)**: రైతులం దరూ తమ పంట రకాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తులసిరాం సోమవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల పరిధిలోని రైతులం దరూ తమ క్లస్టర్ల వారిగా ఏవోలను సంప్రదించి పంట రకాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతులు తమ తమ పంటలు (పత్తి, మొక్కజొన్న,వరి )మొదలగు పంటలు విక్రయం అంతా ఆన్లైన్లో ఉన్నందున పంట నమోదు తప్పనిసరి అని అన్నారు. ఈ పంట నమోదు కార్యక్రమం అక్టోబర్ 25 లోపు చేసుకోవాలని రైతులకు సూచించారు.

# తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్‌కు సన్మానం



**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 1)**: కొడంగల్ నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన దీపక్ శ్యామ్సన్‌ను మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, సేవాలాల్ మండల కమిటీ అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్ సన్మానించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శాలువాతో తహసీల్దార్ దీపక్ శ్యామ్సన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హీరాసింగ్, భీమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఎస్‌జిఎఫ్ జోనల్ క్రీడోత్సవాలు



**శామీర్ పేట,మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 01)** ఉమ్మడి శామీర్ పేట 69వ ఎస్. జి .ఎఫ్. జోనల్ క్రీడోత్సవాలను సోమవారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధి జగన్ గూడ జీనియస్ గ్రామర్ హైస్కూల్‌లో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మూడు చింతలపల్లి ఎంఈఓ భాగ్యమణి, శామీర్ పేట ఎంఈఓ కమలాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో వాలీబాల్, ఖో–ఖో, కబడ్డీ క్రీడాంశాలను నిర్వహిస్తున్నట్లు ఎస్‌జిఎఫ్ జోనల్ క్రీడల కార్యదర్శి గుర్రం సత్తిరెడ్డి తెలిపారు. ఉమ్మడి శామీర్ పేట మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి మొత్తం 180 జట్లు నుండి 2200 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ కృష్ణారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ కల్పనా రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు నాగలక్ష్మి, గోపాల్ చారి, జ్యోతి, మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు



**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 01)**: మండల కేంద్రంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు నినాదంతో సిపిఎస్‌కు వ్యతిరేకంగా తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం దౌల్తాబాద్ అధ్యక్షులు కాట్రావత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు ఇది బిక్ష కాదని, సీపీస్ అనేది ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల విద్యాధికారి వెంకట స్వామి దౌల్తాబాద్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వసంత. హెచ్ ఎమ్ శ్రీహరి రెడ్డి. చెల్లాపూర్ ప్రధానోపాధ్యాయులు హన్మంత్ ఉషన్న మొయినిద్దీన్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ఉపధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నప్రసాద వితరణ



**కీసర, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 1**: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ కాలనీల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. శివానందపురి కాలనీ, శశాంక్ ఎంక్లేవ్, నందన ఎంక్లేవ్, ఆదిత్య నగర్, బాలాజినగర్ కాలనీ, మధురానగర్, మారుతీ ఎంక్లేవ్, ప్రగతి నగర్ ఫేజ్–1లో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు గాలి సంపత్ యాదవ్, డొంకెన రవీందర్ గౌడ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు తోట నరేష్ పటేల్తో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీలవాసులు పాల్గొన్నారు.

## అర్ అండ్ బి అధికారులు బీ టీ రోడ్డు మరమ్మతు చేయండి



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:1): అర్ అండ్ బి అధికారులు లాల్ పహాడ్ నుండి చౌదరి గూడెం ద్వారా జకారం వరకు బి టి రోడ్డు వేశారు. కాని జిల్లేడు దగ్గర సి సి రోడ్డు వేస్తామని వదిలివేసిన 60 మీటర్ల దూరంలో సి సి రోడ్డు ను వెంటనే పనులు పూర్తి చేయాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ మిది గడ్డ బాబు రావు ఓ ప్రకటనలో తెలిపారు. అసలే వర్షాకాలం కాబట్టి మీరు వదిలేసిన దాని కంటే ఇంకా అకాల వర్షాలు పడి మరీ పూర్తిగా దెబ్బతిన్నా దని ఆ రోడ్డు మీద వెళ్లే ప్రయాణికు లు, ద్విచక్ర వాహనాల పై ఎన్నో సార్లు కిందపడి కాళ్ళు చేతులు విరిగిన సంఘటనలు ఉన్నాయని వారు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే సి సి రోడ్డు పనులు పూర్తి చేసి ఆ రోడ్డు మీద వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేయాలని ఆయన కోరారు.

## వినాయక నిమజ్జనానికి బయలుదేరిన యువన్ స్కూల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01): వినాయక నవరాత్రుల సందర్భంగా 5రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథులు సోమవారం నిమజ్జనానికి బయలుదేరాయి. జల్ పల్లి పురపాలక పరిధి శ్రీరామ కాలనీ యువన్ హై స్కూల్ ఆవరణలో ప్రతిష్టించిన గణనాథుడిని సోమవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ తాటి మహేష్, డైరెక్టర్ తాటి సుజాత ఉదయం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులతో కలిసి గణేష్ ఊరేగింపు ప్రారంభించారు. విద్యార్థులు ఆటపాటలతో వినాయకుడి నామస్మరణతో జల్ పల్లి చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 4.68 లక్షలకు వినాయక లడ్డు కైవసం చేసుకున్న బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): వినాయక నవరాత్రుల్లో భాగంగా వినాయక లడ్డును మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కైవసం చేసుకున్నారు. మాక్‌ప్రాజెక్ట్‌లో ప్రతిష్టించిన వినాయకుని వద్ద నిర్వహించిన లడ్డూ వేలంలో బొక్క జంగారెడ్డి 4 లక్షల68 వేల రూపాయలకు కైవసం చేసుకోగ, మరో లడ్డూను సురసాని గోపాల్‌రెడ్డి 1లక్ష 20 వేలకు కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ...పవిత్రమైన వినాయకుని ప్రసాదం పొందడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని, భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సింహారెడ్డి,వీరారెడ్డి, పాండు గౌడ్, నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఎద్దు మృతి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 01) ః చేవెళ్ల మండల ఆలూరు గ్రామంలో ఆదివారం కురిసిన వర్షానికి తోట పాండు ఎద్దు ప్రమాదశాత్తుగా మృతి చెందింది. పోలం వద్ద కట్టేసి స్థలంలో ఎద్దు ప్రమాదశాత్తుగా చనిపోయి ఉందని, ఎద్దు విలువ రూ. 95వేలు ఉంటుందని రైతు వాపోయాడు. అధికారులు, ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం వచ్చేలా చూడాలన్నారు.



## చౌదరి గూడెం ఆర్య వైశ్య వినాయక మంటపంలో ఘనంగా పూజలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:1): మండల కేంద్రము లోని ఆర్య వైశ్య వినాయకునికి సోమవారం నాడు గణేష్ నికి అంగరంగా వై బవంగా గణనాథుని కి రుద్రాభిషేకము వేద మంత్రాల మధ్య పురోహితుడు మఠం రాజ శేఖర్ స్వామీ ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం పురప్రముకులకు, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆకారం విశ్వనాథం, ఆకారం నారాయణ, ఆకారపు యాదగిరి, సుమతమ్మ, ప్రముఖ వ్యాపార వేత్త ఆకారపు నాగరాజు, సౌమ్య, ఆకారపు రామకృష్ణ, మమత, ఆకారపు మాణిక్ ప్రభు, సంధ్యారాణి, ఆకారపు నరేందర్ రాణి, ఆకారపు సుభాస్ అరుణ, కోవూరు సింహయ్య సంధ్య, లక్ష్మణ్ గుప్త శ్రీదేవి, ప్రకాశ్ గుప్త అరుణ, ఆకారపు నరేశ్ సంతోష, నందు ప్రణీత, మహేశ్ సాయి భవాని, ఉదయ్ నీహారిక, చంద్రశేఖర్ శైలజ, ఆకారపు చెందు (చంద్రశేఖర్), మనోహర్, దత్తాత్రేయ, నాని, అక్షయ్ హర్షిత, నవీన్, గోపిశెట్టి మహేశ్, నిలకృష్ణయ్య గుప్త, గందే వెంకటేశ్, ఉట్కు రీ లక్ష్మీనారాయణ, ఆయా గణేశ్ మండపాల నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్‌దారుల సదస్సును విజయవంతం చేయండీ



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 01)బీ కందుకూరు లో ఈనెల 8వ పించనుదారుల సదస్సును విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం కందుకూరు మండలం బాచుపల్లి గ్రామంలో పింఛనుదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పింఛనుదారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు. వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, రెండు వేల రూపాయల నుండి నాలుగు వేల రూపాయలకు, వికలాంగులకు నాలుగు వేల రూపాయల నుండీ ఆరువేల రూపాయలకు పింఛను పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ముఖ్యమంత్రితో తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఎస్పి కందుకూరు మండల అధ్యక్షులు గానుపేట జంగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ కందుకూరు మండల అధ్యక్షులు మల్లెపల్లి క్రిష్ణ మాదిగ , సీనియర్ నాయకులు యాచారం పాండు మాదిగ, బాచుపల్లి గ్రామ అధ్యక్షులు గుమ్మడవెల్లి వెంకటేషం మాదిగ తో పాటు పింఛనుదారులు పాల్గొన్నారు.

## అడవి మృగాల దాటికి 23 మేక పిల్లలు మృతి

**★10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కంబాల విష్ణువర్ధన్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01): అడవి మృగాల దాటికి 23 మేక పిల్లలు మృతి చెందిన ఘటన కందుకూరు మండలం సరస్వతిగూడలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మాదరమోని జంగయ్య తన మేకల దొడ్డి ఉంది. మేకల దొడ్డిలో మేక పిల్లలను ఉంచి మేకలను మేపడానికి అడవికి వెళ్లాడు.ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియన అడవి మృగాలు 23 మేక పిల్లల మెడ భాగంలో కొరికి చంపడం జరిగింది. సాయత్రం దొడ్డికి వచ్చి చూడగా మేక పిల్లలు విగతజీవి పడిఉండడం చూసి కన్నీరుమున్నీరయ్యాడు. విషయం తెలుసుకున్న మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం ఘటనా స్థలాన్ని సందర్శించి అంజయ్య కుటుంబాన్ని ఓదార్చి 10 వేలరూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. దీంతో పాటు వెటర్నరీ వైద్యురాలు సంధ్యారాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కన్యాకుమారి సందర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బూసరమోని ముఖేష్, అల్వాల మహేందర్, పుచ్చల విజేందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పద్మారం గ్రామంలో శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(సెప్టెంబరు:1): చౌదరి గూడెం మండల పరిధిలోని పద్మా రం గ్రామంలో నీ దానగల్ల శ్రీలత ఇందిరమ్మ ఇళ్లు బేసుమెట్, గోడలు పూర్తయింది. ప్రస్తుతం స్లాబ్ దశలో ఉన్నది. ఈ రోజు సోమవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివెంద్రం పల్లి రాజూ పాల్గొని స్లాబ్ ప్రారంభ పూజలు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అప్పటి బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉండి తెలంగాణలో ఏ గ్రామంలో ఒక్కరికీ కూడా ఇళ్లు మంజూరు చేయలేదని ఆయన తెలిపారు. ఆ పది సంవత్సరాల లో ప్రతిగ్రామానికి కొన్ని ఇళ్లు నిర్మించి ఉంటే ఈ నాడు ఇంత మంది నిరుపేదల కొరకు మా ప్రజాపాలన లో ఎంత మంది నిరుపేదలకు ఇళ్లు నిర్మించి తీరుతానని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భుజస్కందలపై వేసుకున్నారని ఆయన తెలిపారు. అలాగే మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న ఆదేశాల మేరకు మన మండలంలో ప్రతి గ్రామానికి ప్రస్తుతం 20 ఇళ్లు మంజూరు చేసిన ఘనత మన ఎమ్మెల్యే శంకర్ కు దక్కిందని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు అశోక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి కుమార్, మాజీ సర్పంచ్ లక్ష్మి సుధ నర్సింలు, చందు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ గౌడ్, వెంకటేశ్, మోహన్, చౌదరి గూడెం మైనార్టీ నాయకుడు అన్వర్ పాషా, పసి, సురేశ్, రమేశ్ ఆయా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : ఇంట్లో ఎవరులేని సమయంలో వ్యక్తి ఉరి వేసుకొని మృతి చెందిన ఘట మండలంలో చోటు చేసుకుంది. తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిదిలోని అంతారం గ్రామానికి చెందిన కావలి కృష్ణయ్యకు గత 12 సంవత్సరాల క్రితం విజయ అనే మహిళతో వివాహం జరిగింది. వీరికి ఒక బాబు కృష్ణయ్య తన బార్య విజయతో తరచు గొడవ పడుతుండేవాడని, పెద్దల సమక్ష్యంలో ఎన్ని సార్లు సర్ధి చెప్పినా తనలో మార్పురాలేదన్నారు. సోమవారం యదావిదిగా తన బార్య విజయతో గొడవ పడ్డ కృష్ణయ్య బార్య కూలి పనికి వెళ్ళగా ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఇంటి పై కప్పు గొట్టానికి ఉరివేసుకొని కృష్ణయ్య మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని అన్న కావలి మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## వృద్దురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

**పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 01) : వృద్దురాలు ఎటు వెళ్ళని స్థితిలో తచ్చాట్లాడుతండగా పోలీసులు గమనించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన సంఘటన మండల కేంద్రలో చోటు చేసుకుంది. తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ వద్ద సాయంత్రం 6గంటల ప్రాతంలో ఒక వృద్దురాలు మానసిక పరిస్థితి స్రమంగా లేక క్రింద పడిపోయిన విషయాన్ని స్థానికుల ద్వార తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ స్పందించి తన సిబ్బందికి తెలియజేయగా పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నిరంజన్ వృద్దురాలి వద్దకు వెళ్ళి ఆమే వద్ద ఉన్న ఆధార్ కార్డు ప్రకారం మిడ్జీల్‌కు చెందిన మారెమ్మగా గుర్తించి మిడ్జీల్‌లోని తన కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్సై తెలిపారు. మతిస్థిమితం లేకండా ఇంటి నుండి బయటికి వెళ్ళిన తమ అమ్మగారిని అప్పగించిన తలకొండపల్లి పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.